'మెనీ మెనీ హాపీ రిటర్న్స్' అంటూ నేను తెచ్చిన ప్రెజంటేషన్‌కు జయకు అందించాము.

'థాంక్స్, అంకుల్!' అంటూ స్వీకరించింది జయ.

'మొత్తమ్మీద మీపాపకు బాగా ట్రెయినింగ్ ఇచ్చావోయ్' అన్నాను ప్రక్కనే వున్న మాధవరావుతో.

'ఆ క్రెడిటంతా వాళ్ళమ్మదే సార్! అయినా దీనికసలు చిన్నప్పట్నుంచీ పెద్దలంటే గౌరవం ఎక్కువండి' అన్నాడు మాధవరావు.

'ఏమ్మా, నిజమేనా?' అని నేను అడిగేసరికి 'అవును' అంది జయ ప్రతి అక్షరాన్ని వొక్కి పల్కుతూ.

'నా టీగర్!' అంటూ నవ్వుతూ బుగ్గమీద చిటికె వేసేసరికి సిగ్గుపడి లోపలికి పారిపోయింది

'ఏమైనా నీవు పిల్లల్ని పెంచటంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నావోయ్! అందుకు నిన్ను అభినందించాలి!' అన్నాను మాధవరావు భుజం తట్టుతూ.

'వారు పెద్దయ్యాక మనల్ని ఆదరించినా, అసహ్యించుకొన్నా, వారిని సక్రమమైన పద్ధతిలో పెంచటం మన బాధ్యత కదండీ?'

'అవునవును' అన్నాను అప్రయత్నంగా.

'రండిసార్! ఇప్పటికే చాలా ఆలస్యమైంది' అంటూ నన్ను ప్రక్కగదిలోకి తీసికెళ్ళాడు. గది చూడటానికి చిన్నదైనా చక్కగా అలంకరించబడి వుంది. గది మధ్యలో అమర్చబడిన టేబుల్ చుట్టూ నాల్గు కుర్చీలు వేసున్నాయి. నేను కుర్చీలో కూర్చున్నాక మాధవరావు లోపలికెళ్ళాడు.

గోడలకు ప్రకృతి దృశ్యాలు కల రంగురంగుల కాలెండర్లు వ్రేలాడుతున్నాయి. ఆ గదిలోనే వో ప్రక్కగా ఉన్న అల్మారాలో రకరకాల బొమ్మలు నన్ను బాగా ఆకర్షించాయి. గాజు తలుపులోంచి బయటకు కన్పడేట్టు అమర్చిన ఆ బొమ్మలు చాలా అందంగా కన్పించాయి నా కంటికి. ముఖ్యంగా వాటిల్లో వేంకటేశ్వరస్వామి విగ్రహం గౌతమబుద్ధుని విగ్రహం నన్ను అమితంగా ఆకర్షించాయి. కళాకారుడెవ్వరో కాని తన హస్త నైపుణ్యాన్ని చాకచక్యాన్ని ఆ విగ్రహాల్లో చక్కగా చూపించాడు. వాటికి ఉపయోగించిన రంగులు కూడా ఆ

నన్ను క్షమించవూ!

రూపాలకు మించి విందుదొరొన్నిచ్చాయి. ఆ క్షణంలో నాకు వినోద్ ఇంట్లో చూసిన నగ్నచిత్రాలు గుర్తుకు వచ్చాయి.

ఒకసారి నేను వినోద్ పుట్టినరోజు పండక్కి వాళ్ళింటికెళ్ళాను. మాధవరావులానే అతను కూడా నన్ను వో ప్రత్యేకమైన గదిలోకి తీసికెళ్ళాడు. విశాలమైన ఆ గదిలోవున్న సోఫాలు, ఖరీదైన కుర్చీలు, డన్‌లప్ పిల్లోస్, కిటికీలకు, గుమ్మాలకు వ్రేలాడుతున్న సిల్కు కర్టెన్స్, గోడలకు వ్రేలాడుతున్న నగ్నచిత్రాలు, పాశ్చాత్య సంగీతాన్ని ఆలాపిస్తున్న ఫారిన్ ట్రాన్సిస్టర్... ఏదో కృత్రిమ లోకాన్ని స్ఫురింపజేశాయి. కాని ఇక్కడి వాతావరణం మాత్రం అందుకు పూర్తిగా విరుద్ధంగా వుంది.

కేవలం వారి వారి ఉద్యోగాలలోనే కాక మనస్తత్వాలలోకూడా వినోద్‌కు, మాధవరావుకు ఎంతో వ్యత్యాసం వుంది.

వినోద్ కూడా నాలానే ఆఫీసర్! అతని విగ్రహానికి, అందానికి తోడు గొప్ప ఠీవి కూడా వుంది. వేసే ప్రతి అడుగూ గంభీరంగా వేయటానికి చూస్తాడు. సాధ్యమైనంత ఆడంబరంగా కన్పడటానికి ప్రయత్నిస్తాడు.

కాని మాధవరావులో అలాంటి లక్షణా లేవీ కన్పించవు.

అతను తన దగ్గరే పనిచేసే స్నేహో! అందర్నీ చిరునవ్వుతో పలకరిస్తాడు. సౌమ్యంగా మాట్లాడుతాడు. సాధ్యమైనంత నిరాడంబరంగా కన్పించటానికి ప్రయత్నిస్తాడు. అందుకనే మాధవరావంటే ఆఫీసులో అందరికి ఇష్టం.

'సారీ సర్! కొంచెం ఆలస్యమైంది' అంటూ ప్రవేశించి చేతిలోవున్న ఫలహారం పళ్ళాన్ని నా ముందుంచాడు మాధవరావు.

ఒకసారి ఆ పళ్ళెంవైపు పరిశీలనగా చూశాను.

బందరులడ్డు...జిలేబి చుట్టలు...కారపు బూంది...పకోడి...

'ఇవన్నీ నేను తినాల్సిందేనా?' అని అడి

...తేహారే! అన్నీకలిపి ఐదు ఐటమ్స్ లేవుకదండీ!' అనేసి లోపలికెళ్ళాడు ...న్నో.

...సారి పళ్ళెంవైపు చూసిన నాకు ...చ్చిన పార్టీలోని ఐటమ్స్ గుర్తు...కొచ్చాయి.

జీడిపప్పు కట్‌లెట్స్, ఏపిల్ ముక్కలు, బిస్కట్స్...

ఫలహారం చేయటం మొదలుపెట్టాను.

పేరుకుమాత్రం రెండూ పుట్టినరోజు పండుగలే!

రెండు ఆతిధ్యాలే!

కాని ఆతిధ్యమిచ్చిన తీరులోనే తేడా వుంది.

పెట్టిన ఐటమ్స్‌యొక్క విలువ ఎక్కువా? తక్కువా? అని ఆలోచించటం అవివేకం! ఆ ఆతిధ్యం వెనుక దాగున్న హృదయపూర్వకమైన ఆదరణకే ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వాలి!

'ఇంకో స్వీట్ తీసుకురమ్మంటారా?' అంటూ వచ్చాడు మాధవరావు.

'నో...నో... థాంక్స్! ఇప్పటికే కడుపు నిండిపోయింది' అంటూ మంచినీళ్ళు త్రాగాను. మాధవరావు తన చేతిలోవున్న స్టీల్‌గ్లాసును టేబుల్‌మీద పెట్టి 'తీసుకోండి!' అన్నాడు.

'మళ్ళీ అదేమిటోయ్?'

'మరేంలేదు! మీకు స్పెషల్‌గా కీర్ చేయించాను' అన్నాడు నవ్వుతూ.

'నీతో పెద్ద చిక్కు వచ్చి పడిందయ్యా! ఏదో పాప పుట్టినరోజని పిలిస్తే వచ్చాను. కాని ఇంత అట్టహాసం చేస్తావనుకొంటే రాకపోదును' అంటూనే గ్లాసు నందుకొన్నాను. మాధవరావు నవ్వుకొంటూ లోపలి కెళ్ళాడు.

మాధవరావిచ్చిన 'కీర్'ను తాగుతుంటే ఆనాడు వినోద్ ఇచ్చిన వాట్ 69 కంటె ఎంతో మధురంగా వున్నదనిపించింది.

నిజానికి ఆనాడు వినోద్ ఇచ్చిన విందు కంటె నేడు మాధవరావిచ్చిన విందే ఇటు శరీరానికి, అటు మనస్సుకు ఎంతో తృప్తిని కల్గించింది.

'నమస్కారం బాబూ' అన్నమాటలు విన్పించగానే సిగరెట్ వెలిగించుకొంటున్న నేను తలెత్తి చూశాను.

నిర్మలంగా నవ్వుతున్న మాధవరావు, అతని ప్రక్కనే నిలబడి తనకు చేతులు జోడిస్తున్న వో వృద్ధుడు కన్పించారు.

ప్రతి నమస్కారం చేస్తూనే ఎవరన్నట్టు మాధవరావువైపు చూశాను.

'మా నాన్నగారు' అన్నాడు.

నీరు కావిపంచె...సన్నటిస్సైను బనీను...నేత తుండు...జీవితం తాలూకు అనుభవాలు అతని ముఖంలోని ముడతల్లో దాగి వున్నాయి.

ఏదో అనిర్వచనీయమైన సంతృప్తి, ప్రశాంతత అతని కళ్ళల్లో గోచరించాయి. ఆ క్షణంలో నాకు మూడు నెలల్క్రితం నన్ను చూడటానికివచ్చిన 'నాన్న' గుర్తుకు వచ్చాడు. నాన్నకూ్కడా ఇంచుమించు అదే వయస్సు వుంటుంది. కాని నా తండ్రి ముఖంలో ఈ సంతృప్తి, ప్రశాంతత నాకెప్పుడూ కన్పించలేదు. అంతులేని అసంతృప్తి ఆయన కళ్ళల్లో కన్పించేది.

'ఏంటి బాబూ, ఆలోచిస్తున్నారు?' అని ప్రశ్నించాడు ముసలాయన.

'మరేం లేదు!'అన్నట్లు 'మీరు ప్రస్తుతం ఇక్కడే వుంటున్నారా?' అని అడిగాను.

'అవును బాబూ! మా చిన్నోడు కూడా జబల్‌పూర్లో రయిల్వేలో చేస్తున్నాడు. ఆడుకూడా నన్ను తనదగ్గరకు రమ్మని ఎన్నో ఉత్తరాలు రాస్తున్నాడు. ముందు నుంచీ పల్లెటూరి జీవితానికి అలవాటు పడిన నాకు ఇక్కడ వుండాలంటేనే కొత్తగా వుంది. వద్దన్నా యినకుండా ఉన్న యింటిని కాస్తా అమ్మించేసి ఈ మాధవే నన్నిక్కడకు రప్పించాడు' అన్నాడు.

'అయితే మీ నాన్నగారు ఏడిపార్టుమెంట్లో పనిచేశారు?' అని అడిగాను.

మాధవరావుకు అవకాశం ఇవ్వకుండానే ముసలాయనే చెప్పటం ప్రారంభించాడు.

'నేనేమీ ఉద్యోగాలు చేయలేదండి. ఏదో మా అయ్య జేర్పిన విద్యనే పట్టుకొని కాగితం గుజ్జుతోను, మట్టితోను బొమ్మలు చేసేవాణ్ణి...'

'మా నాన్నగారు చేసిన బొమ్మలు చూద్దురుగాని రండి' అంటూ అల్మారా వైపు నడిచాడు మాధవరావు.

'ఓహో! ఇవన్నీ మీరు చేసినవేనా? నేను రాగానే చూశాను! చాలా బాగున్నాయి!' అన్నాను.

'ఏమిటో బాబూ. నాకు ఇప్పటికి వోపిక చావలేదురా అంటే యీ మాధవాడు యినటం లేదు. ఇంతవరకు నీవు పడ్డ శ్రమ

బాలు: ఏదో కృష్ణా, రామా— అంటూ హాయిగా కూర్చో—అంటున్నాడు' అన్నాడు ముసలాయన తృప్తిగా.

'మీరు చాలా అదృష్టవంతులు' అన్నాను నేను.

పైకి మాత్రం అలా అనకల్గానే కాని నా హృదయంలో మాత్రం తుఫాను ప్రారంభమయింది.

'అమ్మాయి పండుకునే టైమయింది! నే వెళ్ళి జోకొడితేకాని నిద్రపోదు! వస్తా బాబూ!' అంటూ లోపలి కెళ్ళిపోయాడు ముసలాయన.

'మిస్టర్ మాధవరావ్! థాంక్యూ ఫర్ యువర్ పార్టీ' అంటూ భారంగా లేచాను.

'అసలు ఇలాంటి వేడుకలంటే నాకిష్టం లేదండి. మా నాన్నగారి బలవంతంచేతనే ఈ ఫంక్షన్ చేశాం. మీరు వచ్చి, మీ విలువైన ఆశీస్సులను మా జయకు అంద జేసినందుకు చాలా థాంక్సండి' అన్నాడు మాధవరావు.

'అచ్ఛా! వస్తా మరి!' అంటూ కారు స్టార్టు చేశాను

నేను ఇంటికి చేరేసరికి తొమ్మిది దాటింది. అప్పటికే పిల లిద్దరూ నిద్ర పోతున్నారు. రేణుక మాత్రం ఏదో నవల చదువుతూ కూర్చుంది. నేను బట్టలు మార్చుకొన్నాక 'మీకేదో కవరు వచ్చింది'

నన్ను క్షమించవా!

అంటూ ఓ కవరును తెచ్చి యిచ్చింది రేణుక.

కవరు చింపాను.

'అన్నయ్యా!

ఇక్కడ నాన్న పరిస్థితి ఏమీ బాగుండ లేదు. ఎన్ని ఉత్తరాలు రాసినా నీవు మాత్రం సమాధానం రాయటంలేదు! నన్ను మర్చిపోతున్నందుకు నేనేమీ బాధపడటం లేదు. కాని నాన్న పరిస్థితిని తల్చుకొంటేనే నా గుండె పగిలిపోతూంది. నీ దగ్గర్నుంచి రాగానే నాన్న మంచమెక్కాడు. ఇరుగు పొరుగువారి సహాయంతో డాక్టర్నూ డా చూపించాము. మందులు వాడుతున్నప్పటికీ ఆయనకు ఆరోగ్యం చిక్కలేదు. ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ పరధ్యాన్నంగా వుంటు న్నాడు ఆహారం విషయంలో గాడా శ్రద్ధ చూపించటం లేదు. నానాటికీ ఆయన ఆరోగ్యం క్షీణించిపోతూంది. మానసికంగా ఆయన బాధపడుతున్నారని డాక్టర్గారంటు న్నారు. నా మీద కాకపోయినా, నాన్న మీద నీకేమైనా ప్రేమనేది మిగిలివుంటే వెంటనే బయల్దేరి వస్తావని ఆశిస్తాను—వాసు.'

నా హృదయం బరువెక్కింది.

'నాన్నా!' అంటూ దీర్ఘంగా నిట్టూ ర్చాను.

'అన్నం వడ్డించాను, రండి' అంటూ పిల్చింది రేణుక.

'ఈ పూట నేను భోంచేయలేను రేణూ!' అన్నాను బరువుగా.

'కొద్దిగా తినండి.'

'నాకు ఆకలిగా లేదు.'

'పోనీ 'బోర్న్‌విటా' తీసుకురమ్మం టారా?'

'అక్కర్లేదు.'

'ఏమి తీసుకోకపోతే ఎలాగండి?'

'రేణుకా! ప్లీజ్! నన్ను విసిగించకు!' అని చిరాకుగా అన్నాను.

రేణుక మారు మాట్లాడకుండా వంటిం ట్లోకి వెళ్ళిపోయింది.

నేను లైట్ తీసేసి బెడ్‌మీద వాలి పోయాను.

కళ్ళు మూసుకొన్నానన్న మాటే కాని నిద్ర రావటంలేదు.

నా మనస్సంతా ఆలోచనలతో నిండి పోయింది,

వాసు అంత విషాదంగా ఉత్తరం రాస్తాడని నే నెప్పుడూ ఊహించలేదు.

నిజానికి వాసు అలా రాయటానికి కారణం నా ప్రవర్తనే!

వాడు ఎన్ని ఉత్తరాలు రాసినా తను సమాధానం రాయకపోవటం నేరమే!

ఆమాత్రం రాసే తీరిక, వోపిక తనకు లేదా?

కన్నతండ్రి యోగక్షేమాన్ని పరామ ర్శించలేని కఠినహృదయుడాతను?

తన అదృష్టానికి తన ఉన్నతస్థితికి మూలకారకుడు తన తండ్రే!

రాత్రనక, పగలనక వ్రడంగం పనిచేసి డబ్బు సంపాదించాడు నాన్న.

అదంతా ఎవరికోసం?

పట్టుదలతో తనను ఎమ్. ఏ. వరకు చదివించాడు! కూతుర్ని చేసుకొంటే ఆఫీ సర్ పోస్టు యిప్పిస్తానన్న ధనరాజుగారికి అల్లుణ్ణి చేశాడు.

అలాంటి తండ్రికి తనెంతో ఋణపడి వున్నాడు.

కాని తనేం చేస్తున్నాడు?

పట్టణం జీవితం కావాలని కోరు కుంటున్న తండ్రిని బలవంతాన స్వంత ఊళ్లోనే బంధించి ఆయన మనస్సును క్షోభ పెడుతున్నాడు!



తనొక ఆఫీసరు తండ్రినని నలుగురిలో తిరుగుతూ చెప్పుకోవాలని ఉబలాటపడుతున్న ఆయన కోర్కెను అణచివేస్తున్నాడు తను!

హే భగవాన్ ?

నన్నింత నిస్సహాయంగా ఎందుకు సృష్టించావ్?

అసలు నాన్న మానసికంగా బాధపడటానికి కూడా కారణం తనేనేమో?

పక్కనుంచి వెళ్ళాకనే నాన్న మంచాన పడ్డాడని రాశాడు నాను.

తప్పకుండా నాన్న అనారోగ్యానికి కారణం తనే!

తనవలనే ఏదో పొరపాటు జరిగి వుంటుంది,

ఒకవేళ ఆరోజు సాయంత్రం వినోద్ అన్నమాటలు నాన్నకు వినిపించాయేమో?

అవును...

ఆ మాటల్ని నాన్న వినివుంటాడు!

నా కళ్ళముందు ఆ సాయంత్రం మెదిలింది.

నేను హాల్లో కూర్చొని ఏదో పుస్తకం చదువుతుండగా నాన్న రెండు కప్పులతో కాఫీ తెచ్చి నా కందించాడు.

'అదేమిటి నాన్నా? పిల్లలున్నారు! రాముడున్నాడు! కాఫీ నువ్వు తెచ్చావేమిటి ?' అని అడిగాను.

'ఎవరు తెస్తే ఏముందిలేరా! రాముడు బజారెళ్ళాడు. పిల్లలేమో ఆడుకొంటున్నారు అమ్మాయేమో వంటచేస్తూంది' అన్నాడు.

'నీవు కాఫీ తీసుకొన్నావా?' అని అడిగాను కప్పును టీపాయ్‌మీద పెడ్తూ.

'నేను తీసుకొంటాను కాని ముందు నువ్వు కాఫీ త్రాగు! చల్లారిపోతూంది!' అన్నాడు.

'అలాగే!' అంటూ కాఫీ త్రాగుతుండగా వినోద్ వచ్చాడు.

నా ప్రక్కనే చేతులు కట్టుకొని నిలబడివున్న నాన్నవైపు పరీక్షగా చూశాడు వినోద్.

వదులుగా వ్రేలాడుతున్న పీలంరంగు చొక్కా...కాకీలాగు ... తెల్లటి మీసాలు ... గడ్డంతో...

వినోద్ ఆయనరూపాన్ని పరిశీలించి చూస్తున్నాడని తను గమనించి చిన్నగా దగ్గి నాన్నవైపు తిరిగి 'ఈ కప్పు లోపలికి తీసి కెళ్ళి వినోద్‌కూడా ఓ కప్పు కాఫీపట్రా!'

35సం॥ అనుభవం
వరిబీజము బుడ్డలు బీజకుట్టు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
వివరములకు:
రే ఆండ్ కో ఆసుపత్రి
గౌలిగూడ సిటీ బస్ డిపో ఎదుట,
రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆ.ప్ర.
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544.

తెల్ల వెంట్రుక లుండవు
పొగడ్తగం మాకు ఇష్టం లేదు. కాని మా 'కేస్ రంజిన్' ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లవిగామార్చి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధిపరచును, లాభం పొందినవారు 1000 పైగా మాకు వ్రాసి యున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/—
Western India Co., (S.N.)
P. O. Katri Sarai (Gaya)

కాల్చుకున్నారా!
వెంటనే, వేయండి
బర్నాల్
చల్లని, చమ్మని మందు

చల్లని చమ్మని బర్నాల్ కాల్పులు, కోతలు, పగుళ్లకు, కురుపులకు మరియు గాయాలకు సర్వ ప్రయోజనకారియైన మందు. బర్నాల్ త్వరగా నయంచేసి, సూక్ష్మ క్రిములను సంపూర్ణంగా నిర్మూలిస్తుంది. బర్నాల్ మంట పెట్టదు. అది చల్లగా, చమ్మగా ఉంటుంది...పగిలిన చర్మాన్ని సరిచేయటంలో ప్రకృతికి తోడ్పడుతుంది.
బర్నాల్ 40 సంవత్సరాలకు పైగా అసంఖ్యాక గృహాలలో విశ్వసనీయమైన నివారిణి.
Boots బూట్స్ ప్యూర్ డ్రగ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్
ASP/B/B-17A

నన్ను క్షమించవా!

అన్నాను.

నాన్న వెంటనే టీపాయ్‌మీద తను వది లేసిన కప్పును పుచ్చుకొని లోపలికెళ్ళాడు.

'వ్హాట్, బ్రదర్? ఇంకో కొత్త సర్వెంట్‌ను పెట్టుకొన్నట్టున్నావ్? రాముడే య్యాడు? ఏమైనా మనుష్యులకు ఆశ్రయ మిచ్చేముందు అన్ని విధాల ఆలోచించాలి. సిటీస్‌లో మరీ రాస్కెల్స్ ఎక్కువైపోతు న్నారు. మనిషియొక్క అప్పియరెన్స్ చూసి మనం మోసపోగూడదు!' అన్నాడు.

నేనేదో మాట్లాడాలనుకొన్నాను! కాని నోరు పెగల్లేదు!

వినోద్‌కు తన తండ్రిని పరిచయం చేయమని అంతరాత్మ ఆదేశించింది. కాని మనస్సు అందుకు అంగీకరించలేదు. నేను వినోద్ ఇంటికి ఒకసారివెళ్తే అతను తనకు అతని తండ్రిని పరిచయం చేశాడు. రిటైర్డ్ జడ్జీగారని... లైన్స్ క్లబ్ సెక్రటరీ...అని... ఆయన చేసిన పదవులను గురించి చెప్పాడు. కాని ఏ పదవులూ లేని ఆయన్ని 'తండ్రి' అని చెప్పుకోవటం ఎలా? తన తండ్రి రూపాన్నిచూసి 'సర్వెంట్' అయివుంటాడని ఊహించిన వినోద్‌కు ఆయనే తన తండ్రని చెప్పటం ఎలా?

'మీ తండ్రిగారేం చేసేవారు?' అని అతను ప్రశ్నిస్తే 'కార్పెంటర్!' అని తనెలా సమాధానం చెప్పగలడు?

తనొక కార్పెంటర్ కొడుకునని తెలిస్తే వినోద్ తనను చులకనగా చూస్తాడేమో?

'వ్హాట్ బ్రదర్? ఏమిటీ ఆలోచిస్తున్నావ్? మన ప్రోగ్రాంకు టైమయింది. అక్కడ మనవాళ్ళంతా మనకోసం వెయిట్ చేస్తుంటారు. క్విక్! త్వరగా తయారవ్వు!' అని తొందర పెట్టాడు వినోద్.

నాన్న కప్పుతో కాఫీతెచ్చి టీపాయ్‌మీద పెట్టేసి వెళ్ళిపోయాడు... కన్నతండ్రిని స్నేహితునికి పరిచయం లేని అసమర్థుడు తను.

మట్టితో బొమ్మలు చేసుకొని బ్రతికిన తండ్రిని ఎంతో గర్వంగా తనకు పరిచయం చేశాడు మాధవరావు.

తను పరిచయం చేయకపోగా వినోద్ తండ్రినిచూసి సర్వెంటని భ్రమపడితే, కాదని నోరువిప్పి చెప్పలేకపోయాడు. అలా చెప్పే ధైర్యంకాని, సమయస్ఫూర్తిగాని తనకు లేకపోయాయి.

నాన్న తప్పకుండా వినోద్ మాటలు విని వుంటాడు.

ఎంత అపచారం జరిగింది?

తన తండ్రిని... తనకు ప్రాణంపోసిన తండ్రిని... తనకు రూపాన్నిచ్చిన తండ్రిని ...తన నొక ప్రయోజకుణ్ణి చేసిన పుణ్య మూర్తిని... తను అవమానించాడు.

ఆక్షణంలో తనెందుకలా ప్రవర్తించాడు.

స్నేహితుని ఎదుటే కన్నతండ్రితో, కష్టాలు తీయించటానికి తన మనస్సెలా అంగీకరించింది?

తన చదువు, సంస్కారం ఆక్షణంలో ఏమైపోయాయి? నిస్వార్థహృదయంతో తనకోసం ఎన్నోబాధలు పడిన తన తండ్రికి తను చూపిన కృతజ్ఞత ఏమిటి?

'ఆనందం' అని ముద్దుగా పిల్చుకొంటున్నందుకు ప్రతిఫలంగా తను పితృహృదయానికి కల్గించే ఆనందం ఏమిటి?

తండ్రికి తను తీరని ...ం చేశాడు...

వెంటనే వెళ్ళి చేసిన తప్పుకు క్షమాపణ చెప్పుకోవాలి!

రేపే వెళ్ళాలి—

నాన్నను కల్సుకోవాలి—

—అలా ఆలోచిస్తూనే నిద్రపోయాను!

* * *

ఊరుదగ్గర పడుతున్నకొద్దీ నాలో ఆత్రం అధికమైంది!

నా రాకకు వాసు ఎంతో సంతోషిస్తాడు!

తనమీద ఏర్పరచుకొన్న అపోహలన్నీ తొలగిపోతాయి.

వాసును తీసుకొచ్చి బాగా చదివించి తనలాంటి ఆఫీసర్‌ను చేయాలి! నాన్నను తీసుకొచ్చి మంచి నర్సింగ్‌హోమ్‌లో చేర్పించాలి! ఎంతడబ్బు ఖర్చయినాసరే మంచి ట్రీట్‌మెంట్ ఇప్పించాలి! తనంటే నాన్నకు తిరిగి అభిమానం కల్గేటట్టు చేయాలి! మాధవరావు తండ్రిముఖంలో తను చూసిన సంతృప్తి ఇంతకాలం కరువైన అనురాగం, ఆప్యాయత, ఆదరణ ఆయనకు లభింపజేయాలి!

ఆ వ్యధిత హృదయాన్ని తన అమృత జల్లులాంటి ప్రేమపూర్వక వచనామృతంలో సంతోషపెట్టాలి!

నా ఆలోచనలకంటె వేగంగా పరిగెత్తింది కారు!

మా ఇల్లు రాగానే కారాపాను!

కార్లోంచి దిగుతున్న నన్ను చూసి జనం పోగయ్యారు!

వాళ్ళందర్నీ తప్పించుకొని లోపలికెళ్ళాను.

ఆ దృశ్యాన్ని చూడగానే నా శరీరం భయంతో కంపించిపోయింది.

గడ్డిమీద పడుకోబెట్టిన నాన్న శరీరం—

ఆయన కాళ్ళ దగ్గరే ఏడుస్తూ పడున్న వాసు—

విజయగర్వంతో నాన్న తల వెనుక వెలుగుతున్న దీపం—

'నాన్నా!' అంటూ గట్టిగా అరిచాను.

అంతే!

మరుక్షణంలోనే నా శరీరానికేదో చేతి స్పర్శ తగిలింది.

కళ్ళు విప్పి చూశాను.

'ఏమిటండీ, అలా గావుకేక పెట్టారు?' కంగారుపడుతూ లైటు వేసింది రేణుక.

కళ్ళు నలుముకొని చూశాను.

ఎదురుగా రేణుక కన్పించింది!

ప్రక్కనే మంచమ్మీద పండుకొన్న పిల్లలు కన్పించారు!

నా మనస్సు కుదుటపడింది.

నా హృదయానికి ధైర్యం చిక్కింది.

'రేణూ! మరేమీ కంగారుపడకు! ఏదో పీడకల వచ్చింది! అన్నట్టు...రేపు అర్జంటుగా మా వూరు వెళ్ళాలి...కొంచెం పెందలాడే లెగ్గొట్టు...' అన్నాను.

'అలాగే!' అంటూ లైటుతీసి పండుకొంది రేణుక.

'నాన్నా! నన్ను క్షమించవూ!' అనుకొంటూ మెల్లగా కళ్ళు మూసుకొన్నాను.●